విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

గురువారం 7 నవంబరు, 2024. 4 పేజీలు



టిటిడి బోర్డు మెంబర్‌గా ప్రశాంతిరెడ్డి ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బుధవారం టిటిడి ఛైర్మన్ బి.ఆర్ నాయుడు ఇతర సభ్యులతో కలిసి శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో పాటు తనయులు అర్జున్‌రెడ్డి, నీలిమారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి తదితరులు వేమిరెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైతన్య కృష్ణ, వంశీరెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, సూరా శ్రీనివాసు లురెడ్డి, చెంచు కిషోర్, జెట్టి రాజగోపాల్, మదన్‌రెడ్డి, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేమిరెడ్డి దంపతులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూతిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా ప్రమాణస్వీకారం చేయడం అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. ఈ అవకాశం కల్పించిన సీఎం నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సూట్ కేసులో మహిళ శవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : మహిళా దారుణహత్య?ఏమిటీ హత్యలు.ఒక మనిషి ప్రాణం తీయడం అంటే తృణ ప్రాయంగా అయిపోయింది. గత కొంత కాలంగా చుస్తే నెల్లూరు నగరం నేరాలకు అడ్డాగా మారిపోతుంది అనేందుకు ఇటీవల జరుగుతున్న హ్యత్యలే సాక్ష్యంగా నిలుస్తున్నాయి. తాజా మంగళవారం చెన్నయ్ సమీపంలోని ఒక రైల్వే స్టేషన్‌లో సూట్ కేసుతో అనుమానస్పదంగా ఒక తండ్రి కూతురును అక్కడ రైల్వే పోలీసులు తనిఖీ చేసేందుకు వెళ్ళినప్పుడు తండ్రి కూతురు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో వారికీ అనుమానం వచ్చి సూట్ కేసు ఓపెన్ చేసి చుస్తే మహిళ శవం ప్లాస్టిక్ పేపర్తో చుట్టి ఉండటంతో ఒక్కసారిగా పోలీసులు అవకాక్కైయ్యారు. వారిద్దరినీ పోలీస్ స్టేషన్ కు తరలించి విచారిస్తున్నట్లు అక్కడ పోలీసులు తెలిపిన విషయం మీడియాలో ప్రచారం సాగుతుంది.వీరి వివరాలు సేకరించి నెల్లూరు నగరం సంతపేటకు చెందిన వారు కావడంతో నెల్లూరు సంత పేట పోలీసులకు చెన్నై పోలీసులు సమాచారం ఇచ్చారు.కాగా హత్య కు గురైన మహిళ నెల్లూరు నగరం కు చెందిన మన్నెం రమణిగా తెలిసింది. ఆమె ఇంటి నుంచి బయటకు వెళ్లి ఎంతకు తిరిగి రాకపోతే కుటుంబం సభ్యులు నిన్నటి రోజు ఆమె ఫోటో ను సోషల్ మీడియా పెట్టి ఎవరికైనా కనిపిస్తే తమకు తెలపాలని కోరారు. మంగళవారం ఉదయం ఒక్కసారి సూట్ కేసులో శవం అంటూ వార్తలు రావడం తదుపరి మృతి చెందిన మహిళ రమణి అన్ని తెలవడంతో అందరు షాక్‌కు గురెయ్యారు. అసలు ఏమి జరిగింది? ఎందుకు మహిళ ను హత్య చేశారు. దీనికి మూలం ఏమిటీ అనే కోణంలో పోలీసులు విచారణలో తెలియాల్సి ఉంది.

అవినీతి నిరోధక చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర -కావలి : సామాజికవేత్త మాలకొండ రెడ్డి మన దేశ ఆర్థిక రాజకీయ మరియు సామాజిక పురోభివృద్ధికి అవినీతి ఒక ప్రధాన అవరోధమని లోక్‌అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు కావలి పట్టణంలోని జనతాపేటలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవరణలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఎం నరేంద్ర అధ్యక్షత వహించారు. మాలకొండ రెడ్డి మాట్లాడుతూ అవినీతి నిరోధక చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని అవినీతి రహిత సమాజం కొరకు కృషి చేయాలని కోరారు. అవినీతిని నిర్మూలించడానికి నియంత్రించడానికి కేంద్ర సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మరియు సిబిఐ, లోక్ పాల్ ఉన్నాయి. రాష్ట్రస్థాయిలో ఏసీబీ లోకాయుక్త సిఐడి పనిచేస్తున్నాయి ప్రతి పౌరుడు అవినీతిని ప్రోత్సహించకుండా బాధ్యతాయుతమైన పౌరుడుగా సమాజంలో ఎదగాలని కోరినారు లంచం ఇవ్వడం తీసుకోవడం రెండు కూడా నేరమని తెలిపారు బ్యాంక్ మేనేజర్ ఎం నరేంద్ర మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్నా అవినీతి రహిత సమాజ నిర్మాణానికి పౌర సంస్థలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు నిరంతరం కృషి చేయడం ద్వారా ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఉద్యోగులు ఖాతాదారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జంగాలపల్లి గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలోని జంగాలపల్లి గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. బుధవారం ఆయన గిరిజన కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటాచలం మండలం ఇడిమేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గిరిజన కాలనీ నందు గిరిజనల యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు.జంగాలపల్లి నందు నివాసం ఉంటున్న గిరిజనులు ఇడిమేపల్లి పంచాయతీకి సంబంధించిన వారు అయితే వీరికి పందుల యొక్క బెడద ,దుర్వాసనతో అల్లాడి పోతున్నారని చెప్పడం జరిగింది .అదే కాకుండా తాగునీటి సమస్య స్మశానానికి రోడ్డు లేదని , వాళ్ళల్లో కొంతమందికి పెన్షన్ కూడా రావట్లేదని తెలిపారున్నారు.ఎన్డీఏ కూటమి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పై సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పి వారికి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో గ్రామాలలో ఎక్కడ కూడా అభివృద్ధి పనులు జరిగిన పరిస్థితులు లేవని, తాగడానికి నీళ్ళు గానీ ,స్మశానాలకి రోడ్లు ,పెన్షన్లు ఇవన్నీ కూడా చేయకుండానే ఐదు సంవత్సరాలు కాలయాపన చేసిన వ్యక్తి వైసిపి పార్టీ మాజీ మంత్రి మాజీ శాసనసభ్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి అని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎక్కడెక్కడ గ్రామాలలో ప్రజల సమస్యలు ఉన్నాయోతెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా అడుగులు వేస్తూ ప్రభుత్వ అధికారులందరూ కూడా ప్రజలకు చేరువలో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించే విధంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, స్థానికులు చల్లా చెంచయ్య, అఖిల్, ఉప్పు పద్మయ్య, మణి, చల్లా చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం స్మశానవాటికలో ఆక్రమణలను ఆపాలి

విశాలాంధ్ర-విడవలూరు: ఊటుకూరు ముస్లిం స్మశాన ఆక్రమణలో ఆపాలి ముస్లిం పెద్దలు మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలోని ముస్లిం స్మశానాన్ని కొంతమంది ఆక్రమించుకుని ఇల్లు కట్టుకుంటున్నారని ఆ గ్రామ ముస్లిం పెద్దలు తెలిపారు ముస్లిం పెద్దలు స్మశానంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఊరు పుట్టినప్పటి నుండి ముస్లింలకు మసీదు వెనుక స్మశానం ఉందని స్మశానం పక్కన కొంతమంది గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని ఈ మధ్యకాలంలో ఆ గొలుసులు తీసివేసి బిల్డింగులు కట్టుకుంటున్నారని అదేమని అడిగితే తమపై దౌర్జన్యం చేస్తున్నారని మీరు దిక్కున్న చోట చెప్పుకోమని అంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు మేము నిరుపేదలమని గొడవలకు పోయే సంస్కృతి మాకు లేదని వారు తెలిపారు ఈ సమస్యపై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కల్పించుకుని ఈ స్మశాన ఆక్రమణలు ఆపించాలని ఈ స్మశానాన్ని పనికి ఆహారం కింద సదును చేయించాలని వారు కోరారు అదేవిధంగా గ్రామ పెద్దలు కూడా ఈ స్మశానం పట్టించుకుని వారు కూడా మాకు తగిన న్యాయం చేయాలని వారు తెలిపారు ఈ వివేకల సమావేశంలో కొడవలూరు విడవలూరు ముస్లిం జేఏసీ అధ్యక్షులు ఖలీల్ ఖాన్ గ్రామ పెద్దలు ఎస్.కె మౌలాల్ ఎస్కే కాలేషా ఎస్ కే సాదక్ కి జిలాని ఎస్కే మాన్సూర్ ఎస్కే రఫీ పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు

పారదర్శకంగా

విధి నిర్వహణ చేయండి

సీఈఓ మోహన్ రావు

విశాలాంధ్ర- కావలి రూరల్: విధి నిర్వహణలో పారదర్శకంగా పనిచేస్తూ పరిపాలన అభివృద్ధి సాధించాలని నెల్లూరు జిల్లా సీఈఓ మోహన్ రావు తెలిపారు. బుధవారం నెల్లూరులోని తమ కార్యాలయానికి కావలి మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన అభివృద్ధి సాధించే విధంగా విధి నిర్వహణ సాగించాలని తెలిపారు. అంతే కాకుండా పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో పలు అంశాలు సీఈఓ దృష్టికి కావలి ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి తీసుకెళ్లారు. పరిపాలన అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఆయన ఎంపీడీవోకి హామీ ఇచ్చారు.

అంగన్వాడి కేంద్రంలో తల్లుల సమావేశం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం కాగితాలపూరు, ఎల్ ఎన్ పురం లోని అంగన్వాడి సెంటర్లో తల్లుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ వెంకటాచలం ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి పాల్గొని బాలింతలు కిశోర బాలికలు రక్తహీనత పోషకాహారం గురించి వివరించారు. పిల్లలకు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. గర్భవతులు హెచ్ బి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అదేవిధంగా పండ్లు ఆకుకూరలు గర్భవతులు తీసుకోవాలని సూచించారు. అలాగే అయోడిన్ ఉండే ఉప్పును వాడాలని తెలిపారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మనుబోలు సెక్టర్ సూపర్వైజర్ సిహెచ్. రమణమ్మ, ఏఎన్ఎం జయరామమ్మ,రేవతి, విజయమ్మ , గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

ఆదాలతో మాజీ ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు, మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని బుధవారం సాయంత్రం కందుకూరు మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని ఆదాల క్యాంపు కార్యాలయంలో ఇరువురు నాయకులు పలు అంశాలపైన చర్చించారు.

అక్రమ రవాణా బియ్యం పట్టివేత

విశాలాంధ్ర- కావలి రూరల్: కావలి రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ జి .రాజేశ్వరరావు ఆదేశాల మేరకు 4వ తేదీన కావలి రూరల్ ఎస్ఐలు బాజీ బాబు, కే బాలకృష్ణయ్య తన సిబ్బందితో వెళ్లి కావలి మండలం ముసునూరు టోల్ ప్లాజా వద్ద వాహనాలను తనిఖీలు చేపట్టారు. వారి తనిఖీల్లో ఒంగోలు వైపు నుండి చెన్నై వైపు పోవు టి.యన్ 09 సి ఎట్క 8040 నెంబర్ గల లారీని మరియు మరో లారీ అయిన టి.యన్ 52 యం 5659 నెంబర్ గల లారీని రెండు లారీల్లో ఉన్న మొత్తం 55 టన్నులు పి డియస్ బియ్యాన్ని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా రవాణా చేస్తున్నందున సదరు బియ్యంను, రెండు లారీలను ఎస్సైలు స్వాధీనం చేసుకున్నారు .కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

రామచంద్రపురం ఇసుక పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం, ఇసకపాలెం గ్రామాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం .సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్లో వేసుకోవాల్సిన వరి రకాలను వాటి కాల పరిమితులను గురించి వివరించడం జరిగింది. దీర్ఘకాలిక వరి రకాలను అక్టోబర్ 15 నుంచి నవంబర్ 15 వ తేది వరకు, స్వల్పకాలిక రకాలను నవంబర్ 15 నుంచి డిసెంబర్ 15 తేదీ వరకు వేసుకోవచ్చునని తెలియజేయడం జరిగింది. రైతులు వరి నాట్లు వేసుకునేటప్పుడు నారు కొనలను తుంచి నాటడం వల్ల పురుగుల, తెగుళ్ల ఉధృతిని చాలా వరకు తగ్గించుకోవచ్చునని తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో విఏఏ ఎం మీరయ్య, కే శ్రీలత ,సిహెచ్ సుగుణ మరియు రైతులు పాల్గొన్నారు

ఈనెల 10లోగా నారు మడులుపోయాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: నవంబర్ 10లోగా రైతులు నారుమల్లు పోసుకోవాలని ఇందుకూరుపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రాజ్ కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని బ్రహ్మదేవం, పెడతా పోలూరు రైతు సేవ కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. బీపీటీ 5204 వరి రకాన్ని ఈనెల పదవ తేదీ లోపల నారు పోసుకుని తర్వాత నాటుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే మిగిలిన వరి రకాలు ఈనెల 15వ తేదీ తరువాత ఆర్ ఎన్ ఆర్15048, కె ఎన్ ఎం.1638, కె ఎన్ ఎం.733, ఎన్. ఎల్. ఆర్.3354, ఎం టి వంటి రకాలను నారు పోసుకొని రైతులు నాటుకోవాలని తెలిపారు. విత్తన శుద్ధి సుడోమోనాస్, బే వి స్టీన్, ట్రై సైక్లోజోల్ వంటి మందులతో శుద్ధి చేసుకోవాలని తెలిపారు అనంతరం మండల వ్యవసాయ అధికారి జ్యోత్స్నరాణి మాట్లాడుతూ రెండు కిలోల ట్రైకోడెర్మా విరిడి ని 100 కిలోల పశువుల ఎరువుతో కలిపి పొలంలో వేసుకున్నట్లయితే వేరు కుళ్ళు, కాండం కుళ్ళు, తెగుళ్లు రాకుండా నివారించవచ్చని తెలిపారు. రైతులందరికీ ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. ఇఫ్కో జిల్లా మేనేజర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నారు పోసే ముందు విత్తనాలను నానో బిజెపితో ట్రీట్మెంట్ చేసుకుని పోసుకుంటే వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది నారు ఏపుగా పెరుగుతుందని ఆయన తెలిపారు. నా నో యూరియా, డి ఎ పి, యూరియాకు బదులుగా పంటలపై వాడుకోవచ్చని తెలిపారు. నానో ఇరుగులు వాడిన రైతులు ఎవరైనా ప్రమాద శాత్తు మరణిస్తే వారికి ప్రతి బాటిల్ కి 10000 చొప్పున 20 బాటిల్ కొన్నవారికి రెండు లక్షల రూపాయలు బీమా ఉచితంగా రైతులకు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే రైతులు తప్పకుండా బిల్లులు డీలర్ నుండి తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాము వ్యవసాయ సహాయకులు ప్రసన్న, నవీన్, కరిముల్లా రైతులు పాల్గొన్నారు.

పాఠశాలలో వేదిక నిర్మాణం ప్రగతి పథంలో జడ్పీహెచ్ఎస్

విశాలాంధ్ర-అనంతసాగరం: నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దేది పాఠశాలల్లోనే కనుక గుడికి చేసే ఉపకారం కన్నా బడికి చేసే సహాయం గొప్పది అంటారు. అనంతసాగరం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేదిక నిర్మాణం కొరకు స్థానిక పాఠశాలలో పనిచేస్తున్న బయాలజీ ఉపాధ్యాయుడు మెట్టుకూరు సుబ్బారెడ్డి పాఠశాలలో నూతనంగా వేదిక నిర్మాణాన్ని సొంత నిధులతో చేపట్టనున్నారు. దాదాపు ఐదు లక్షల రూపాయల వరకు ఖర్చుతో కూడుకున్న స్టేజి నిర్మాణ భూమి పూజను బుధవారం నిర్వహించారు. అనంతరం పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు ఉపయోగపడే వివిధ పనుల కొరకు దాతలు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని స్థానిక ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. అనంతరం పాఠశాల సిబ్బంది మెటుకూరు సుబ్బారెడ్డి కి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్రెడ్డి లక్ష్మి ప్రసన్న ,పాఠశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

HINDUJA HOUSING FINANCE

HINDUJA HOUSING FINANCE LIMITED

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
Corporate office at 167-169, 2nd Floor, Anna Salai, Saidapet, Chennai – 600015,
and Branch address : 51/12-12-E3, 2nd Floor, Tilak Nagar, Revenue Colony,
Ward No. 51, Opp. to Vidyuth Bhawan, Above Andhra Bank, Kurnool-518002

DEMAND NOTICE

You the below mentioned Borrowers, Co borrowers and Guarantors have availed Home Loans/Loan Against Property facility (ies) by mortgaging your immoveable property/ies from HHFL. You defaulted in repayment; your loan/s was classified Non-Performing Assets. A Demand Notice under section 13(2) of Securitization and Reconstruction of Financial Asset and Enforcement of Security Interest Act 2002 for the recovery of the outstanding dues sent on last known addresses however the same have returned un served. Hence the contents of which are being published herewith as per Section 13(2) of the Act read with Rule 3(1) of the Security Interest (Enforcement) Rules, 2002 as and by way of Alternative Service upon you.
Details of the Borrowers, Co borrowers, Guarantor, Securities, Outstanding Dues, Demand Notice sent under Section 13(2) and Amount claimed there under are given as under

Sr. No.	Name of the Borrower/ Co-Borrower/Guarantor/LAN No.	NPA Date	Date of Demand Notice & Outstanding Amount
1	"1. Mr. JAMBUGOLAM PRASAD S/O J.CHANDRAIAH. (Borrower). 2. Mrs. JAMBUGOLAM REVATHI W/O J.PRASAD. (Co-Borrower). Both are Residing at: R/O SAI NAGAR, AGRAHARAM PETA, LA SAGARAM, NAIDUPETA, NELLORE DIST, PIN CODE-524126. **Application Nos. AP/NLR/NLOR/A000000237 CO/CPC/CPCO/A000000020".**	05-09-2024	01-11-2024, Rs. 21,82,879/- (Rupees Twenty One Lakhs Eighty Two Thousand Eight Hundread and Seventy Nine Only) as on 29/10/2024.
	Description of Secured Asset in respect of which Interest has been created - "S.P.S.R.Nellore Dist, Gudur Registration Dist, Naidupet Sub-Registar Office, Naidupet Mandal and Naidupet Nagar Panchayat,6th Ward , 5th Block, Garidi Street, L.A. Sagar, Uraf Agraharam Village Lands, SY.NO: 78,Old Door No:6-5-8,Assesment No:3568, New Door No:5-3-49, New Assessment: 1153005084, 1153001083, Current Service No:983,3524 of slab Roofed House, ACC Sheets House Bounded By: EAST : COMPOUND WALL OF PASALA JAYAPRAKASH AND OTHERS DIMENSIONIN IN THIS DIRECTION 16'-00", WEST : VALMETIVARI STREET DIMENSIONIN IN THIS DIRECTION 16'-00" NORTH : SITE OF NAGARAM PADMAMMA ADJACENT TO 01.1/2 WIDTH SITEOF SCHEDULE MENTIONED PROPERTY WALL DIMENSIONIN IN THIS DIRECTION 66'-00', SOUTH : JOINT WALL IN BETWEEN CHANGALARAYILLU HOUSE & THIS PROPERTY DIMENSIONIN IN THIS DIRECTION 66'-00" With in these boundaries as per Measurements an extent of 1056Sq.ft or 14 Ankanamas 48Sq.ft. or 117.33 Sq.Yds,or 98.55Sq.Mts of site, in it above Door Numbers(31 ¾ *14 ¾) Construction Measuring 468 Sq.ft, or cement sheets house and (12 ¾ *06 ¼) construction Measuring 80 Sq.ft, of cement sheet Bathrooms (09 ¾ *14 ¾)measuring 144 Sq.ft of slab Roofed House(05 ½ * 12 ½) measuring 69.Sq.ft of cement sheets Bathroom there in, for this house fixed doors, door frames, windows , ceiling materials, one feet site, current service and including with all Easementary rights Appuretanant there to."		
2	"1. Mr. MAMIDI CHANDRASEKHAR REDDY S/O PEDDA YANADI REDDY, (Borrower). 2. Mrs. MAMIDI CHANDRAKALA W/O MAMIDI CHANDRASEKHAR REDDY, (Co-Borrower). Both are Residing at: R/O KOLLAPUDI (V), DEVARAPALEM, NELLORE DIST, PIN CODE 524004. **Application Nos. AP/NLR/NLOR/A000000438".**	05-09-2024	02-11-2024, Rs. 14,57,108/- (Rupees Fourteen Lakhs Fifty Seven Thousand One Hundred and Eight Only) as on 29/10/2024.
	Description of Secured Asset in respect of which Interest has been created - "Nellore Registration Dist, Nellore Sub-Registar Office, at present S.P.S.R Nellore Dist, Nellore Registration Dist, Buja Buja Nellore Sub-Registrar Office, Nellore Rural Mandal, Kondlapudi Grama panchayat, Devarapalem Mazara, Kondlapudi village, SY.NO:20, Consisting of AC.1.77 Cents, in it AC.0.32 Cents, in it AC.0.09 ½ Cents, Or 57.48 Ankanamas or 459.84 Sq.yds of Site, in it Assessment No:665of R.C.C Roofed House, Site, Etc. Bounded By: EAST: 15 FEET, JOINT PASSAGE, WEST: LAND OF BELLAM CHINNA PENCHALA REDDY, NORTH : REMAINING SITE OF EXECUTANT, SOUTH: ROAD With in these boundaries an Extent of 57.48 Ankanamas or 459.84 Sq.yds of Site, in it 1330 Sq.ft, of R.C.C, Roofed House there in, for this House Fixed Doors, Door Frames, Windows, Ceiling Materials, one feet site, Current Service No: 3511306000232 Etc, with All Easements Rights.".		

The above borrower/s are advised to make the payments of outstanding within period of 60 days from the date of issuance of notice U/s. 13 (2), failing which further steps will be taken after expiry of 60 days from the date of issuance of notice U/s. 13 (2) dated mentioned above as per the provisions of Securitization and Re-construction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002

Date: 07.11.2024, Place: Nellore — Sd/- Authorised Officer, Hinduja Housing Finance Ltd.,

ఎమ్మెల్యేకు చలంచర్ల ప్రజలు రుణపడి ఉంటారు

విశాలాంధ్ర- కావలి రూరల్: చలంచర్ల పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి పరిష్కారం దొరకని కొన్ని దశాబ్దాల నుంచి జటిలమైన సమస్య అయినా చలంచర్ల రహదారి సమస్యను రిజర్వ్ ఫారెస్ట్ అధికారులతో సమయస్ఫూర్తిగా మాట్లాడి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ దగ్గర నుంచి రోడ్డు అనుమతులు మంజూరు చేపించిన కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డికి చలంచర్ల పంచాయతీ ప్రజలు జీవితాంతం రుణపడి ఉంటామని చలంచర్ల తెలుగుదేశం పార్టీ నాయకులు చాగంటి వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. కావలి నియోజకవర్గంలో చాలా మంది శాసనసభ్యులు ప్రాతినిధ్యం వహించడం జరిగిందన్నారు. వారందరూ చెయ్యలేని ఈ రోడ్డు సమస్యను పరిష్కరించి చలంచర్ల పంచాయతీ ప్రజల హృదయాల్లో నిజమైన ప్రజానాయకుడిగా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి నిలిచారని కొనియాడారు. ముఖ్యంగా చలంచర్ల గ్రామ పంచాయతీలోని అడవి ప్రాంతం అయినటువంటి మారు మూల గ్రామాలు అయిన చలంచర్ల పంచాయతీలోని పెద్దవరం, మరియు పెపెలావారిపాలెం గ్రామాలు ఇప్పటివరకు అడవి ప్రాంతంలో ఉండటంతో రోడ్డు సదుపాయం ఈ గ్రామాలకు వెళ్లేందుకు ప్రభుత్వానికి సంబంధించిన రెవిన్యూ పరమైన స్థలం లేకపోవడంతో రోడ్డు నిర్మాణం చేపట్టడంలో గతంలో కావలి నియోజకవర్గానికి శాసన సభ్యులుగా పనిచేసిన వారందరూ ఫారెస్ట్ అధికారులతో మాట్లాడిన వారు నిరాకరించారు. అప్పుడు నుండి ఈ గ్రామాల ప్రజలు సరైన రోడ్డు సదుపాయం లేక చాలా ఇబ్బందులు పడ్డ విషయం అందరికీ తెలిసిన విషయమన్నారు. కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సహకారంతో రాజువారి చింతలపాలెం నుండి పెద్దవరం గ్రామం వరకు ఒక రోడ్డు అదేవిధంగా పెద్దవరం నుండి చలంచర్ల గ్రామం వరకు మరొక రోడ్డును, అదేవిధంగా చలంచర్ల నుండి పెపెలావారి పాలెం వరకు మరియు పేపెలావారి పాలెం నుండి అడవి అడవి లక్ష్మీపురం పంచాయతీ వరకు, అక్కడనుండి నుంచి చెవూరు రోడ్ నేషనల్ హైవే వరకు ఫారెస్ట్ అనుమతి మంజూరు చేయించిన కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డికి చలంచర్ల పంచాయతీ ప్రజల తరపున ప్రత్యేక ధ్యవాదములు తెలుపుతున్నామని చలంచర్ల పంచాయతీ మాజీ సర్పంచ్ చాగంటి రమణమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు సునీల్ , మిగతా తెలుగుదేశం నాయకులు ధన్యవాదాలు తెలిపారని చాగంటి వెంకటేశ్వర్లు తెలిపారు.

అన్నగారిపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర- కావలి రూరల్ : కావలి మండలం అన్నగారిపాలెంలో బుధవారం కావలి వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు సహకారంతో కావలి వ్యవసాయ శాఖ సంచాలకులు చల్ల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ శాఖ అధికారి లలిత హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడిఏ చల్ల నాగరాజు మాట్లాడుతూ కావలి ప్రాంతంలో వర్షాలు బాగా కురవడంతో రైతాంగం వ్యవసాయ సాగుకు సిద్ధమైనారన్నారు. ఖరీఫ్ సీజన్ మొదలు కావడంతో కావలి ప్రాంత రైతాంగం సౌలభ్యం కొరకు ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై వరి వంగడాలను అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్క రైతన్నలు తమకు అందుబాటులో ఉన్న రైతు భరోసా కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వరి విత్తనాలను రాయితీపై తీసుకొని వ్యవసాయ సాగుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా బయట ప్రైవేటు విత్తన దుకాణాల్లో కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించి విత్తనాలను కొనుగోలు చేయాలని సూచనలు అందజేశారు. అదేవిధంగా సస్యరక్షణ చర్యల కోసం మందులు పిచికారి చేసేటప్పుడు దుకాణ నిర్వాహకుల దగ్గర రసీదు తీసుకుని నాణ్యమైన మందులను కొనుగోలు చేసి వ్యవసాయ సాగు చేసుకోవాలని తెలిపారు. రైతులకు ఏమైనా సందేహాలు వచ్చినట్లయితే వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు సలహాలు పాటించి అప్రమత్తంతో వ్యవహరిస్తూ వ్యవసాయం చేసుకొని మంచి దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నగారి పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు కోదండరామపురం బీసీ కాలనీలో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కార్తీకమాసం మొదటి బుధవారం పురస్కరించుకొని స్వామివారికి పంచామృతాలతో అభిషేకం స్వస్తి పుణ్యావాచనం మహా గణపతి హోమం నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం భారీ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకి ఉభయ దాతలుగా కీర్తిశేషులు యారాసి రోహిణి జ్ఞాపకార్థం భర్త వెంకటేశ్వర్లు, కుమారులు హరికృష్ణ నవీన్, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

నీరు అందక ఇక్కట్లు

విశాలాంధ్ర - ఉలవపాడు : ఉలవపాడులోని మండల తాసిల్దార్ కార్యాలయానికి దగ్గర పైపులైను మరమ్మతులు చేపట్టి సుమారు పది రోజుల గడుస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదు కేవలం గుంత తీసి వదిలివేయడంతో పరిసర ప్రాంత ప్రజలకు నీటి సరఫరా అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ అధికారులు నిర్లక్ష్యంతో నీటి కోసం దూర ప్రాంతాల నుండి ద్విచక్ర వాహనాలపై వాడుకునే నీరు కూడా తెచ్చుకోవాల్సి వస్తుందని ఇకనైనా ఉన్నదా అధికారులు స్పందించి త్వరితగతిన పూర్తి చేసి నీరు అందించాలని స్థానికులు కోరుకుంటున్నారు. కరెంటు స్తంభాలు మార్చే సమయంలో కనీస అవగాహన లేకుండా ప్రజలకు ఇబ్బందికరమైన వాతావరణ ఏర్పాటు చేస్తున్నప్పటికీ పంచాయితీ అధికారులు నిమ్మక నిరీత్తినట్లు వ్యవహరించడంపై స్థానికులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని ఆలోచనలో ఉన్నారు. జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు

ప్రజల సహకారంతో కాలువ పూడికతీత పనులు

విశాలాంధ్ర- కావలి రూరల్ :కావలి మండలం కొత్తపల్లి పంచాయతీలో బుధవారం పూడిక తీత పనులను కొత్తపల్లి ప్రజలందరి సహకారంతో పార్టీలకు అతీతంగా చేస్తున్నట్లు నాయకులు పొన్నగంటి రవీంద్ర, మార్కండేయులు తెలిపారు. మార్కండేయులు మాట్లాడుతూ గ్రామ ప్రజల అందరి సహకారంతో పూడికతీత పనులు చేస్తున్నామని తెలిపారు.అదేవిధంగా ఆ కాలువ కింద ఉన్న సాగులో ఉన్న రైతాంగం అందరి సహాయ సహకారంతో కాలువ పూడికతీత పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయంలో కావలి శాసన సభ్యులు కావ్య కృష్ణారెడ్డి దృష్టికి తీసుకుపోలేదని ఆయన తెలిపారు. చిన్న విషయాల్లో ఎమ్మెల్యే దృష్టికి ఎందుకు తీసుకుపోవాలని మేమే గ్రామ ప్రజల సాకారంతో కాలువ పూడికతీత పనులు చేస్తున్నామని మార్కండేయులు తెలిపారు. కావలి అభివృద్ధికి కృషి చేస్తున్నఎమ్మెల్యేకావ్య కృష్ణారెడ్డి కావలి ప్రజలకు దొరకటం అదృష్టంగా భావించాలన్నారు.

పాపకన్ను రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి

నేదురుమల్లి నివాళులు

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండల వైఎస్ఆర్ సిపి ప్రముఖులు పాపకన్ను రాజశేఖర్ రెడ్డి ఉత్తర క్రియలు సందర్భంగా వారి నివాసంకు వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి చేరుకొని పాపకన్ను రాజశేఖర్ రెడ్డి ఉత్తర క్రియలలో పాల్గొని అయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మేకపాటి రాజమోహన్ రెడ్డి, మేకపాటి విక్రమ్ కుమార్ రెడ్డి, గురుమూర్తి, మేరిగ మురళీధర్, భువన అభినయ్ రెడ్డి, పాపకన్ను మధురెడ్డి, దయాకర్ రెడ్డి, బత్తిన పట్టాభిరామిరెడ్డి, తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనారిటీ కార్యదర్శి డాక్టర్ ఖాదర్ భాషా, సయ్యద్ ఆరీఫా, మండల నాయకులను, కార్యకర్తలను మర్యాద పూర్వకంగా కలిశారు.

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోండి

విశాలాంధ్ర -కావలి: కేవలం 100 రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకుందాం. రెండు సంవత్సరాల పాటు 5 లక్షల రూపాయల ప్రమాద భీమాకు అర్హత పొందే అవకాశము సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నూతన సభ్యత్వ నమోదు మరియు గత సభ్యత్వ రెన్యువల్ చేసుకొను విధానమును వివరించేందుకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మీ గ్రామంలో/ మీ వార్డులలో అందుబాటులో ఉంటారన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలందరూ ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శాసనసభ్యులు దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) నాయకత్వంలో రాష్ట్రంలోనే సభ్యత నమోదులో కావలి నియోజకవర్గం ప్రధమ స్థానంలో ఉండాలనే దృఢ సంకల్పంతో ముందుకు కొనసాగుదాం కొత్త సభ్యత్వాల నమోదు మరియు రెన్యువల్ కొరకు ఈ లింకుని క్లిక్ చేసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని పొందాలన్నారు.

ఈశ్వరుని విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన



విశాలాంధ్ర -మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు స్మశానంలో ఈశ్వరుడు బొమ్మ ఏర్పాటుకు బొమ్మిరెడ్డి పార్థుశ్వర రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. గతంలో ఆయన స్వర్గ గ్రామం ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసిందే, ఈ క్రమంలో ఈశ్వరుడు విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తూ శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరి గోపాల్ రెడ్డి ,ఏలూరు భాస్కర్ రెడ్డి, యువకులు ఉన్నారు.

ఎస్సీఎస్టీ విద్యార్థులకు డీఎస్సీ శిక్షణకు స్క్రీనింగ్ టెస్ట్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు డీఎస్సీ శిక్షణ కొరకు ఈనెల 10 న జరుగబోవు స్క్రీనింగ్ టెస్ట్కు అన్ని విధాలుగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా రెవెన్యూ అధికారి జె ఉదయభాస్కర్ రావు సంబంధిత అధికారులను కోరారు. డీఎస్సీ శిక్షణార్థులైన ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు రెసిడెన్షియల్ విధానంలో ఉచిత శిక్షణ కొరకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణ కొరకు సమన్వయ కమిటీ సమావేశం డిఆర్ఓ ఛాంబర్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈ నెల10న ఉదయం10:30 గంటల నుండి 1:30 వరకు ఆన్లైన్ విధానంలో జిల్లాలోని నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్, నెల్లూరు, జెనెక్స్ విజన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అండ్ టెక్నాలజీ, నెల్లూరు, గీతాంజలి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గంగవరం, పి బి ఆర్ విశ్వోదయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, కావలి, డి బియస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మద్దూరుపాడు,కావలి, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్,కందుకూరు లలో జరుగునన్నారు. జిల్లాలో మొత్తం 499 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరవుతారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విధ్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మంచినీటి వసతి సౌకర్యం, ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగినంత పోలీస్ బందోబస్తుఏర్పాటుచేయాలన్నారు విద్యార్థులందరూ ఉదయం10 గంటలకు ఖచ్చితంగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, అదేవిధంగా స్మార్ట్ వాచీలు,మొబైల్ ఫోన్స్, క్యాలిక్యులేటర్స్,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు పరీక్షా కేంద్రం లోనికి అనుమతి లేదన్నారు. జ్ఞానభూమి వెబ్ సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. పరీక్షలు విషయమై అనుమానాలు ఉంటే హెల్ప్ డెస్క్ నెంబర్ 95816 30003 సంప్రదించవ చ్చునన్నారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాసులు, ఐటిడిఎ పిఓ పరిమళ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పెంచలయ్య, ఇంజనీరింగ్ కాలేజి ప్రతినిధులు హాజరయ్యారు.

అన్నా క్యాంటీన్కు పవని నాగేంద్రప్రసాద్ విరాళం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్కు గత రెండు నెలల నుంచి ఇంటూరి నాగేశ్వరరావు శాసనసభ సభ్యులు ఆధ్వర్యంలో విరాళాలు అందజేస్తున్నారు. అందులో భాగంగా కందుకూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అనూషకి మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి మందిరం ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ ధర్మపత్ని జయలక్ష్మిలు 10,000 రూపాయలు అందజేశారు.

డివిజన్‌కు కోటి రూపాయలతో అభివృద్ధి: కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు 30వ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి బుధవారం శంఖుస్థాపన చేశారు. నక్కా గోపాల్ నగర్‌లో 35 లక్షల రూపా యలతో చేపట్టనున్న రోడ్లు, పైప్ లైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన స్థానికులను ఉద్దేశించి ప్రసంగించారు. రూరల్ ప్రజలు చరిత్ర సృష్టించే మెజారిటీతో తనను గెలిపించారని పేర్కొన్నారు. ఎక్కడా రాజకీయ వివాదాలకు, కక్షసాధింపు చర్యలకు పాల్పడవద్దని టిడిపి శ్రేణులకు సూచించారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని మొత్తం 26 డివిజన్లకు కోటి రూపాయలచొప్పున 26 కోట్లుత్వరలో కేటాయించనున్నామని, ఆ నిధులతో ఆయా డివిజన్లలో అభివృద్ధి పనులు చేయిస్తామని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెల్లడించారు.

పర్లపాడులో గ్రామసభ

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం మడమ నూరు పంచాయతీ పర్లపాడు గ్రామంలో బుధవారం రెవెన్యూ అధికారులు రీ సర్వేకు సంబంధించి గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఈ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ మంజుల మీడియాతో మాట్లాడుతూ గతంలో జరిగిన రీ సర్వేకు సంబంధించి అభ్యంతరాలు రాష్ట్ర ప్రభుత్వం ఈ గ్రామ సభలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ గ్రామ సభల్లో పేర్లు తప్పు, ఉమ్మడి ఆస్తుల తేడాలు ముటేషన్ వాటిపై అర్జీలను స్వీకరించాం అన్నారు.ఈ అర్జీల స్వీకరించిన అనంతరం 15 రోజుల్లోపు సమస్యను పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో రీ సర్వేలో పెద్ద ఎత్తున తప్పులు జరిగాయని భావించి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున లబ్ధిదారులు వచ్చి అర్జీలను ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ, వీఆర్వో నాగేంద్ర, సచివాలయ సర్వేయర్ శివ, టిడిపి నాయకులు నూనె లక్ష్మయ్య ,సంజీవ నాయుడు, మాసూమ్ భాయ్, కూరపాటి సురేష్, వెంకటేష్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర- కావలి: గెలుపే లక్ష్యంగా ఆత్మ విశ్వాసంతో క్రీడల్లో పోటీ పడాలని నెల్లూరు టీచర్స్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల వేదికగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో అండర్ 19, 68వ అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గెలుపు ఓటమితో సంబంధం లేకుండా జట్టు విజయమే లక్ష్యంగా పోరాడి ఆసియా క్రీడల స్థాయిలో కబడి ఆడేలా మిమ్మల్ని మీరు తీర్చిదిద్దుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే వ్యక్తికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇటువంటి క్రీడా పోటీలకు ఆతిథ్యం ఇచ్చిన డిబిఎస్ ఇంజనీర్ కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిని కళాశాల యాజమాన్యం మరియు కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను శాలువాతో సన్మానించారు. కళాశాల చైర్మన్ దామిశెట్టి శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ క్రీడల్లో రాణించే వ్యక్తులకు ప్రభుత్వ ఉద్యోగుల్లో అవకాశం ఉంటుందని కబడ్డి మన రాష్ట్ర క్రీడని ఈ ఆటకు మంచి ప్రాధాన్యత ఉందని ప్రతి జట్టు కూడా విజయ లక్ష్యం వైపు నిలవాలని పిలుపునిచ్చారు. తమ కళాశాలలో 13 జిల్లా జట్లు ఈ కబడ్డీ పోటీల్లో పాల్గొనటం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన క్రీడాకారులు మార్చ్ ఫస్ట్ మరియు మన రాష్ట్ర సాంస్కృతి కార్యక్రమమైన కోలాటం కావలి విద్యార్థులచే వచ్చిన అతిథులను ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివి రావు మరియు టీచర్స్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, డి.వి.ఈ.వో మధు బాబు, ఆర్ ఐ ఓ శ్రీనివాసులు, స్టేట్ కబడ్డీ అబ్జర్వ్, గంగాధర్ , నెల్లూరు జిల్లాఅండర్ 19ఆర్గనైజింగ్ సెక్రెటరీ డి.శిరీష్, డిఎస్డి ఓ రాజు, టోర్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ,వై. సత్యనారాయణ, జేబీ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, జడ్పీహెచ్ఎస్ స్కూల్ చిరంజీవి పిడి , డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్, దాసరి శివసాగర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సుప్రీం తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి

విశాలాంధ్ర-రాపూరు: ఎస్‌సి వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం వేంటనే అమలు చెయాలని రాపూరులో విలేకరుల సమావేశంలో ఎంఎస్పీ మండల ఇన్చార్జి చింతకుంట అంకయ్య మా దిగ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలియజెసారు ఈ కార్యక్రమ ములో పాల్గోన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబద్కర్ మాదిగలు మా ట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సధనకై గత ముప్పైసంవత్సరాలుగా అలు పెరగని పోరాటం చేశామని ఆపోరా ట ఫలితగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీ ర్పుతో మాదిగ మాదిగ ఉపకులాల ప్రజ జీవితాల్లో వెలుగులు సంతోషా న్ని వ్యక్త పరిచిన తరుణంలో ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును ఈరా ష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చే యాలని ప్రస్థుతం జరుగుతున్న ఉ ద్యోగాల భర్తీ ఆపాలని కోరారు రాపూరు మండలంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా చలామణివుతున్న గోవిందు రంగయ్య మాదిగకు ఎమ్మార్పీఎస్ ఉధ్యమానికి ఎటువంటి సంభందం లేదని దాదాపు రెండు సంవత్సరాల నుండి అతను ఉద్యమంలో నుండి పక్కకు వెళ్ళి ఉంటూ మరలా తన ఉనికి కాపాడు కోవడానికి మరలా ఎమ్మార్పీఎస్‌గా మండలంలో ఉధ్యమం పేరుతో చలామణి అవడం కరెక్ట్ కాదన ఇప్పటి నుండి అతను తన చర్యలు మానుకోవాలని లేదంటే చర్యలను తీసుకుంటామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో తాడి రాజా ఎంఎస్పీ ఉపాధ్యక్షులు పచ్చి గళ్ళ బాబు మాదిగ పచ్చిగళ్ళ వెంక టరమణ మాదిగ ఆశీర్వాదం మాదిగ, ఏసుపోగు పెంచలయ్య మాదిగ తదితరులు పోల్గొన్నారు.

లక్ష దీపోత్సవానికి ఏర్పాట్లు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతుల సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగనున్న కార్తీక మాస లక్ష దీపోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గత 8 సంవత్సరాలుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్తీకమాస లక్ష దీపోత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది నవంబర్ 8,9,10 తేదీల్లో నెల్లూరు నగరంలోని విఆర్సి మైదానంలో లక్ష దీపోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కమిటీ సభ్యులు ఏర్పాట్లను శరవేగంగా చేస్తున్నారు. ఇప్పటికే ప్రధాన వేదిక పనులు పూర్తికాగా, దీపోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లైటింగ్ పనులు చేస్తున్నారు. యాగశాల నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. భక్తుల కోసం ప్రత్యేకంగా క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది నాసిక్ త్రయంబకేశ్వరంలోని శివుడి నమూనా, అయోధ్య రామాలయం నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

ఇంటూరిని కలిసిన కందుకూరు గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణంలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం కందుకూరు పట్టణానికి చెందిన గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుని మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు పట్టణంలో భద్రత దృష్ట్యా నూతనంగా ఏర్పాటు చేస్తున్న సి.సి కెమెరాలు ఏర్పాటు కొరకు 3 లక్షల రూపాయలు చెక్కును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి అందజేశారు..ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ డివిజనల్ అధికారిపి. బాలసుబ్రమణ్యం కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు..

ముమ్మరంగా సభ్యత్వ నమోదు : మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు కావలి లోని వారి కార్యాలయంలో ఈరోజు పత్రికా విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడుతూ టిడిపి సభ్యత్వాలను 60 శాతం పూర్తి చేసే దిశగా సభ్యత్వాలు నమోదు చేస్తున్నామని తెలియ జేశారు చంద్రబాబు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ ప్రజలకు పార్టీ సభ్యత్వం పొందడం వలన జరిగే ప్రయోజనాలు తెలియజేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. రోడ్లు, కాలువల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం శంఖం పూరించిందని పేర్కొన్నారు. రైతులకు పుష్కలంగా నీరు అందుబాటులో ఉందని, మరోసారి రైతు ప్రభుత్వంగా చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం దీపం పథకం, ఇసుక ఫ్రీ స్కీములను అమలు పరచడంలో చంద్రబాబు సక్సెస్ అయ్యారని తెలిపారు గత వైసిపి ప్రభుత్వం నకిలీ మద్యం అమ్మి వేలకోట్లు దోచుకున్నారని, ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వంలో నాణ్యమైన మద్యం తక్కువ ధరలకు ఇవ్వటం జరగబోతుందని తెలియజేశారు.

ఏపిఎంకు వినతిపత్రం ఇచ్చిన వివోఏ లు

విశాలాంధ్ర-అనంతసాగరం : వెలుగు వివో ఏ ల రాష్ట్రకమిటి పిలుపులో భాగంగా వారి సమస్యలపై అనంతసాగరం మండల వెలుగు వివోఏ ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఏపీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వివో ఏ ల యూనియన్ మండల కార్యదర్శి చీదర్ల లక్ష్మి దేవి మాట్లాడుతూ రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా దశల వారిగా తమ సమస్యల పరిష్కారం కోసం కార్యక్రమాలు నిర్వహిస్తామని అందులో భాగంగా స్థానిక ఏపిఎం కు తమ సమస్యలు గురించి వినతి పత్రం అందజేశామని, అలాగే 08వ తేదీ గురువారం ర్యాలీగా వెళ్లి తహసిల్దర్‌కి వినతి పత్రం ఇచ్చే కార్యక్రమం చేపడతామని వివో ఏలు గ్రామాలలో ఉండే పొదుపు మహిళలకు అనేక రకాలుగా సేవలు అందిస్తున్నామన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము యొక్క పథకాలను ప్రచారం చేయడంలో కీలకంగా వెలుగు వివోఏ లు పని చేస్తున్నారని, ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అయిన 3 సంవత్సరాల కాల పరిమితిని రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అలాగే తమ జీతాలను సంఘబంధం అకౌంట్ లో పడకుండా నేరుగా వీఓఏ ల అకౌంట్ లో పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనంత సాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా,యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిపిఓను కలిసిన కావలి ఎంపీడీవో

విశాలాంధ్ర- కావలి రూరల్: నెల్లూరులోని డిపిఓ కార్యాలయంలో బుధవారం జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డిని కావలి మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు. కావలి మండలానికి చెందిన పలు అంశాలపై జిల్లా పంచాయతీ అధికారితో చర్చించారు.